

రేపు అమరజీవి బాబూరావు సంస్మరణ సభ

తాడేపల్లిగూడెం: కార్మిక నేత, అమరజీవి చింతకాయల బాబూరావు సంస్మరణ సభ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక నేత చింతకాయల బాబూరావు(63) అక్టోబర్ 30వ తేదీన గుండె సంబంధిత సమస్యతో చికిత్స పొందుతూ ఆకస్మికంగా మృతి చెందారని తెలిపారు. ఆయన అకాల మరణం పీడిత ప్రజల, కార్మిక ఉద్యమాలకు, సిపిఎం పార్టీకి, కుటుంబానికి తీరని లోటు అని తెలిపారు. ఆయన సంస్మరణ సభ ఈనెల 6వ తేదీ గురువారం మార్కెట్ బైపాస్ రోడ్డు కాపు కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, ఎంఎల్‌సి బొలిశెట్టి శ్రీనివాస్, టీచర్ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి హాజరవుతారన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

రంగు మారితే
ధాన్యం కొనేదెవరు..!

- తుపానుకు నేలనంటి నీటిలో నానిన వరి పంట
- రెండు జిల్లాల్లో లక్ష ఎకరాలకుపైగా ఇదే పరిస్థితి
- ధాన్యం రంగు మారుతుందని చెబుతున్న రైతులు
- పశ్చిమలో ధాన్యం కొనుగోలు ప్రారంభం, ఏలూరు జిల్లాలోనూ సన్నద్ధత
- రంగుమారిన ధాన్యం కొనుగోలుపై నిబంధనలు ప్రకటించని ప్రభుత్వం
- రైతులు నష్టపోయే వరకూ పట్టించుకోరా?

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

తుపాను ప్రభావంతో నేలనంటిన వరి పంట రంగుమారే అవకాశం ఉండటంతో ఆ ధాన్యం ఏవిధంగా కొనుగోలు చేస్తారో స్పష్టత ఇవ్వకుండా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించడంపై రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇదే అదునుగా మిల్లర్లు రైతులను పెద్దఎత్తున దోపిడీ చేసే పరిస్థితి ఏర్పడనుండగా, గతంలో ఇదేవిధంగా జరిగిందని గత అనుభవాలను రైతులు గుర్తు చేసుకుంటున్నారు. రంగుమారిన ధాన్యం కొనుగోళ్లపై స్పష్టత ఇచ్చి ముందుకు సాగాలని అన్నదాత కోరుతున్నారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రారంభమైంది. పశ్చిమగోదావరి జిల్లాలో సోమవారం ధాన్య కొనుగోళ్లు ప్రారంభించి 60 టన్నులు కొనుగోలు చేశారు. ఏలూరు జిల్లాలో మరో రెండు, మూడు రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మొంథా తుపాను ప్రభావంతో నేలనంటి నీటిలో నానిన పొలాల్లో ధాన్యం రంగు మారనున్నట్లు రైతులు చెబుతున్నారు. రంగుమారిన ధాన్యం కొనుగోలు ఏవిధంగా కొనుగోలు చేస్తారో ప్రభుత్వం ఇప్పటి వరకూ ఎటువంటి నిబంధనలు విడుదల చేయలేదు. చూద్దాంలే అన్నట్లు అంతా వ్యవహరిస్తున్నారు. మిల్లర్లు ధరలో కోతలు పెట్టేవరకూ పట్టించుకోరా అన్న అనుమానాలు నెలకొన్నాయి. గత వైసిపి ప్రభుత్వంలో మిల్లులకు చేరిన ధాన్యాన్ని ఆపివేసి తేమశాతం, రంగుమారిన ధాన్యంకు అదనంగా ఫోన్‌పే ద్వారా డబ్బులు వసూలు చేసిన పరిస్థితిని రైతులు గుర్తుచేసుకుంటున్నారు. ప్రస్తుత ఖరీఫ్‌లో పశ్చిమగోదావరి జిల్లాలో 2.05 లక్షల ఎకరాలు, ఏలూరు జిల్లాలో



1.95 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారు. ఇటీవల విరుచుకుపడిన మొంథా తుపాను వరిసాగుపై తీవ్ర ప్రభావం చూపించింది. ఈదురుగాలులకు వరిపొలాలు నేలనంటాయి. చాలాచోట్ల ఇప్పటికీ వరి పంట నీటిలోనే నానుతుంది. వ్యవసాయాధికారుల అంచనాల ప్రకారం రెండు జిల్లాల్లో దాదాపు 35 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో పంట దెబ్బతింది. అధికారులు లెక్కించిన పంటంతా 33 శాతంపైనే దెబ్బతిన్నదే. నేలనంటిన పంట రెండు జిల్లాల్లో లక్షకుపైగా ఎకరాల్లో ఉంటుందని తెలుస్తోంది. నేలనంటి, నీటిలో ఉన్న పంట కచ్చితంగా రంగు మారే అవకాశం ఉంటుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం 17 శాతానికిపైగా తేమ ఉంటే ధాన్యం తీసుకోరు. అదేవిధంగా ఐదు శాతానికి మించి రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేయని పరిస్థితి ఉంది. ఏలూరు జిల్లాలో 5.75 లక్షల మెట్రిక్ టన్నులు, పశ్చిమలో 6.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని తుపాను ముందు అధికారులు అంచనా వేశారు. వరిపంట ఈనిక, గింజ గట్టిపడే దశలో తుపాను రావడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే పరిస్థితి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రావని అన్నదాత తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఈ తరుణంలో రంగుమారిన ధాన్యం పేరుతో మిల్లర్లు ధరలో కోత విధిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. రంగుమారిన ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం ముందుగానే స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

మిల్లర్లు కొర్రీలు పెడితే పరిస్థితి ఏమిటి?

తుపాన్లు, వర్షాలు వచ్చినప్పుడు మిల్లర్లు రైతుల పట్ల అత్యంత దారుణంగా వ్యవహరించిన తీరు అందరికీ అనుభవమే. తేమ, రంగుమారిన కారణాలతో రైతుల నుండి మిల్లర్లు ఎదురు డబ్బులు వసూలు చేయడం, భారీగా ధరలో కోత విధించడం అందరికీ తెలిసిందే. ప్రభుత్వం ముందుగానే మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని అంతా కోరుతున్నారు. ధాన్యం కొనుగోలు ముమ్మరంగా ప్రారంభమయ్యే వరకూ పట్టించుకోకపోతే ఈలోపు చాలామంది రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది.

నిబంధనలు సడలించి కొనుగోలు చేయాలి

కె.శ్రీనివాస్, రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి

రంగుమారిన, తడిసిన ధాన్యం కొనుగోలులో నిబంధనలు సడలించి కొనుగోలు చేయాలి. ఇప్పటి వరకూ ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. వెంటనే స్పష్టత ఇవ్వాలి. గింజ గట్టిపడే దశలో వర్షాలు రావడంతో తాలు శాతం పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది. నిబంధనలు సడలించి కొనుగోలు చేయకపోతే రైతులు తీవ్ర ఇబ్బందులు పడతారు. దళారులు రంగ ప్రవేశం చేయకుండా నివారించాలి.

ఉదయం ఎండ.. సాయంత్రం వర్షం

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలో మంగళవారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారింది. ఆకాశం మేఘావృతమై వర్షం కురిసింది. దీంతో ప్రజలు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. మొంథా తుపాను ప్రభావంతో జలమయమైన ప్రాంతాల్లో నీరు ఇంకా బయటికి వెళ్లలేదు. దీంతో మరోసారి వర్షం కురవడంతో ఆ నీరు రహదారులపైన గోతుల్లోకి చేరింది. లోతట్టు, ఖాళీ ప్రాంతాల్లో నీరు పేరుకుపోయి ఉండటంతో దోమలు పెరిగి రోగాలు ప్రబలుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రజల రోగాల బారిన పడకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పెనుమంట్ర: మంగళవారం సాయంత్రం మండలంలో భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రతకు ప్రజలు ఇబ్బంది పడ్డారు. రైతులు పొలాల్లో తుపాన్ వల్ల నేలనంటిన వరి పంటను నిలబెట్టే పనులు చేశారు. అయితే సాయంత్రం ఉన్నట్లుండి కురిసిన భారీ వర్షంతో పరిస్థితి మొదటికొచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పాలకొల్లు: పాలకొల్లులో మంగళవారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారి వర్షం దంచి కొట్టింది. దీంతో కార్తీకమాసం యాత్రికులు తడిచి ముద్దయ్యారు. ఉదయం ఎండ తీవ్రంగా కాసినప్పటికీ సాయంత్రం ఆకాశం మేఘావృతమై వర్షం కురిసింది. దీంతో ఇళ్లకు వెళ్లే విద్యార్థులు, వ్యాపారులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



మొగల్తూరులో కురుస్తున్న వర్షం

పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా ఒక్క అనుమతులు ఇవ్వడమే కాకుండా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు యూనిట్లను మంజూరు చేసే వరకు పరిశ్రమల శాఖాధికారులు అన్ని సహాయ సహకారాలను అందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన 24వ జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశాన్ని జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా ఔత్సాహికవేత్తలకు అనుమతులు ఇచ్చి సరిపెట్టడం కాకుండా వారు యూనిట్ ఏర్పాటు చేసి ఉత్పత్తిని ప్రారంభించే వరకు పూర్తి సహాయ సహకారాలను అందించాలని పరిశ్రమల శాఖాధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 25 నుండి ఇప్పటి వరకు వివిధ శాఖల అనుమతుల కోసం 1,495 దరఖాస్తులురాగా 1,467 దరఖాస్తులను ఆమోదించామని, మరో 243 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందని తెలిపారు. పిఎంఇజిపి పథకం 2025-26 కింద యూనిట్ల స్థాపన, మంజూరు కోసం 2025 అక్టోబర్ 30 వరకు 189 దరఖాస్తులను బ్యాంకులకు పంపామని, 63 యూనిట్లు బ్యాంకులు మంజూరు చేశాయని, బ్యాంకుల వద్ద పెండింగ్‌లో 117 దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా పరిశ్రమల శాఖాధికారి యు.మంగపతిరావు, ఎపిఐఐసి ఎం.స్వామి, జిల్లా చేనేత జౌళి శాఖాధికారి అప్పారావు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ స్వాతి పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం

జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

ప్రజాశక్తి - భీమవరం

జనవిజ్ఞాన వేదిక గత 35 ఏళ్లుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మండలస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 20 మండలాలు, ఐదు పట్టణాల్లో విజయవంతమైనట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లుల శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలోని 8, 9, 10 తరగతులకు చెందిన విద్యార్థులు 296 టీమ్‌లుగా పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను బయటకు తీయడానికి, సైన్స్ పట్ల అవగాహన, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి చెకుముకి సైన్స్ సంబరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల నుండి ఒక్కొక్క జట్టు చొప్పున ఈ నెల 18న జిల్లా కేంద్రం భీమవరంలో జరిగే జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొంటారని తెలిపారు. మండలస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేసిన మండల విద్యాశాఖాధికారులకు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, దాతలకు, చెకుముకి మండల కన్వీనర్లకు ధన్యవాదాలు తెలిపారు.



బహుమతులతో విద్యార్థులు

చదువుతో పాటు పోటీతత్వాన్ని పెంచుకోవాలి

యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.పట్టాభిరామయ్య

ప్రజాశక్తి - కాళ్ల

ప్రతి విద్యార్థి చదువుతో పాటు పోటీతత్వాన్ని పెంచుకోవాలని యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్.పట్టాభిరామయ్య అన్నారు. కాళ్ల హైస్కూల్లో మండల చెకుముకి సైన్స్ సంబరాలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండలంలోని ప్రభుత్వ యాజమాన్యం నుండి ఎనిమిది ఉన్నత పాఠశాలలు, ప్రయివేటు యాజమాన్యం నుండి మూడు ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రభుత్వ యాజమాన్యం నుండి సీసలి హైస్కూల్ ప్రథమ స్థానం, కోపల్లె హైస్కూల్, కాళ్ల హైస్కూల్స్ ద్వితీయ స్థానంలో నిలిచాయి. ప్రయివేటు యాజమాన్యంలో వెస్ట్ బెర్రీ పాఠశాల ప్రథమ స్థానంలో, అభ్యాస్ పాఠశాల ద్వితీయ స్థానంలో, కెవికె.రాజు పాఠశాల తృతీయ స్థానంలో నిలిచాయని మండల కన్వీనర్ బి.రాజమౌళి కోటేశ్వర స్వామి తెలిపారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమొంటోలు, పుస్తకాలు బహుమతులుగా అందించారు. ఈ సందర్భంగా బహుమతి ప్రధానోత్సవంలో కాళ్ల హైస్కూల్ ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని ఎంవిడి.మాధవి మాట్లాడుతూ పిల్లలు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ పాఠశాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు వెంకటరామయ్య, పి.విజయ్ కుమార్, విష్ణు ప్రసాద్, కెవిడి.ప్రసాద్, వెంకయ్య, ఎన్.శ్రీనివాస్, సాయినాథ్, సురేష్, లలిత కుమారి పాల్గొన్నారు.



కాళ్ల : సర్టిఫికెట్లు, మెమొంటోలతో సైన్స్ విజేతలు

పెనుమంట్ర : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యాన చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం హాల్లో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు జామాను రామలక్ష్మణరావు, మండలంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థి బృందాలు ఉత్సాహంగా పరీక్షలో పాల్గొన్నాయి. తదుపరి ప్రకటించిన ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాముడూరు విద్యార్థులు డి.వెంకట కృష్ణ ప్రియ, కె.హర్ష ప్రియ, వి. గురు సత్య శివ, గరువు విజయ ఇంగ్లీష్ స్కూల్ విద్యార్థులు జె.షణ్ముఖ ప్రియ, ఎ.నికిత, టి.దివ్య సత్య ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి చెకుముకి పరీక్షకు అర్హులయ్యారని ప్రకటించారు. పరీక్షలో పాల్గొన్న అన్ని స్కూల్స్ విద్యార్థులకు పాఠశాల స్థాయిలో ప్రథమంగా నిలిచినందుకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమాన్ని పెనుమంట్ర మండల చెకుముకి కన్వీనర్ చింతపల్లి ఉదయ్ కిరణ్ సమన్వయం చేశారు. కార్యక్రమానికి ఆహార వసతి అందించిన మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు కర్రి వెంకట నారాయణ రెడ్డి(వాసు)కి జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

తాడేపల్లిగూడెం : జనవిజ్ఞాన వేదికచే ప్రతి సంవత్సరం నిర్వహించబడే పట్టణస్థాయి, మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో పట్టణస్థాయి ప్రయివేట్ స్కూల్స్ విభాగంలో ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పిఎం.లాస్య పదవ తరగతి, డి.లలిత 9వ తరగతి, పి.శ్రీకృష్ణ చైతన్య ఎనిమిదవ తరగతి టీం ప్రథమ స్థానంలో నిలిచింది. పట్టణస్థాయి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో టిఎస్ఎం జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు రేలంగి విజయ భవాని పదవ తరగతి, మేడపాటి విగ్నేశ్వర్ 9వ తరగతి, ఎన్.ఉమా నాగశ్రీ 8వ తరగతి టీం ప్రథమ స్థానంలో నిలిచారు. తాడేపల్లిగూడెం మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కొమ్ముగూడెం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు దుర్గా భవాని పదవ తరగతి, పి.గీతా దీపిక తొమ్మిదవ తరగతి, కె.భాను శ్రీ ఎనిమిదవ తరగతి టీం ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ పోటీలను జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలు డి.మల్లికార్జునరావు, సిహెచ్ బి.రవికుమార్‌ల ఆధ్వర్యాన నిర్వహించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు టిఎస్ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైనం సత్యనారాయణ బహుమతులను ప్రదానం చేశారు.

వీరవాసరం : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యాన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ మంగళవారం వీరవాసరం ఎంఆర్‌కె జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ పోటీలలో పదమూడు గ్రూపులు పాల్గొన్నాయి. ప్రభుత్వం పాఠశాల నుండి తోలేరు జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రయివేటు పాఠశాల నుండి భారతీ పబ్లిక్ హైస్కూల్ ప్రథమ స్థానాలు సాధించి జిల్లా స్థాయికి అర్హత సాధించినట్లు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బోను దుర్గాప్రసాద్ సహకారంతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జుత్తిగ శ్రీనివాస్, సైన్సు ఉపాధ్యాయులు పి.హరికృష్ణ, బోణం ఆదినారాయణ, పి.గజేంద్రఘట్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.


పాలకొల్లు : జనవిజ్ఞాన వేదిక వారిచే ప్రతి సంవత్సరం నిర్వహించే పట్టణ స్థాయి, మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను స్థానిక బిఆర్ఎంవి మున్సిపల్ హైస్కూల్లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ కెఎస్‌పిఎన్.వర్మ, ఎంఇఒ-2 ఆర్.గంగాధర్ శర్మ, పాఠశాల హెచ్ఎం ఝాన్సీ లక్ష్మీబాయి చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా సహాయ అధ్యక్షులు కెవి.రాయపరాజు, చెకుముకి పరీక్ష కన్వీనర్ సిహెచ్.వెంకట్రావు, జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

రాజ్యసభ సభ్యులు పాకాకు ఉపాధ్యాయ ఎంఎల్‌సి గోపీమూర్తి వినతి

ప్రజాశక్తి - భీమవరం

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని, సమస్యను కేంద్ర మానవ వనరుల శాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణను పిడిఎఫ్ ఎంఎల్‌సి బొర్రా గోపీమూర్తి కోరారు. స్థానికంగా రాజ్యసభ సభ్యుని కార్యాలయంలో సత్యనారాయణకు గోపీమూర్తి మంగళవారం ఈ మేరకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి గోపీమూర్తి మాట్లాడుతూ ఈ ఏడాది సెప్టెంబర్ ఒకటో తేదీకి ఐదు సంవత్సరాల తర్వాత ఉద్యోగ విరమణ పొందే ఉపాధ్యాయులంతా సర్వీసులో కొనసాగాలంటే తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణులు కావాలని, లేదా ఉద్యోగం నుండి రిటైర్ కావాలని కోర్టు తీర్పు చెప్పిందన్నారు. ప్రమోషన్ కావాలంటే టెట్ పాస్ కావాల్సిందేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఉద్యోగం పొందడానికి జిల్లా సెలక్షన్ కమిటీ పరీక్ష రాసి ఇంటర్వ్యూ ద్వారా ఎంపికై ఇప్పటికే 25 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన వారికి టెట్ పాస్ కావాలనే నిబంధన సరికాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలని, 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించేలా మానవ వనరుల శాఖా మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈయన వెంట యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు ఉన్నారు.



వినతి ఇస్తున్న ఎంఎల్‌సి గోపీమూర్తి

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - భీమవరం

69వ రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ నెట్‌బాల్ పోటీలకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అండర్-17, అండర్-14 బాల బాలికల జట్లను గొరగనమూడి స్వామి జ్ఞానానంద హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఎంపికలు నిర్వహించి ఎంపిక చేశామని జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శులు పిఎస్ఎన్.మల్లేశ్వరరావు, డి.సునీత తెలిపారు. ఈ క్రీడా ఎంపికలను గొరగనమూడి హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని బి.శ్రీదేవి ప్రారంభించారు. అండర్-17 నెట్‌బాల్ పోటీలకు ఎంపికైన వారు విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు, అండర్-14 పోటీలకు ఎంపికైన వారు పాలకోడేరు మండలం శృంగవృక్షంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.కుద్దూస్, గొరగనమూడి పీడీ ఎన్.విజయలక్ష్మి, తోలేరు పీడీ పి.శ్రీనివాస్, పీడీలు చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం, నెట్‌బాల్ సంఘ సభ్యులు దావూద్, విజయ్ పాల్గొన్నారు. గొరగనమూడి గ్రామ సర్పంచి గొట్టుముక్కల శివాజీరాజు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని బి.శ్రీదేవి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు కె.అలివేలుమంగ, డి.సునీత, పిఎస్ఎన్.మల్లేశ్వరరావు, దుర్గాప్రసాద్ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.



ఎంపికైన జట్టు క్రీడాకారులు వీరే

సహకార బ్యాంకుల్లో తప్పులు చేస్తే కఠిన చర్యలు

ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని సహకార బ్యాంకుల్లో పని చేస్తున్న సిబ్బందిగానీ, పాలకవర్గ సభ్యులుగానీ ఏవైనా తప్పులు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని రాష్ట్ర ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు స్పష్టం చేశారు. స్థానిక క్రాంతి కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ మహాజన సభ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మహాజన సభను విజయవంతంగా నిర్వహించడం ఆనం దంగా ఉందన్నారు. తాడేపల్లిగూడెంలోని బ్యాంకుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై చర్యలు తీసుకోవడం, ఆడిటర్ల నియామకంపై చర్చించి తగిన తీర్మానాలు చేసినట్లు తెలిపారు. కోఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రైతులకు అందించాల్సిన సేవలు, వడ్డీ రాయితీ, ప్రభుత్వ సహకారం వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించామన్నారు. రానున్న రోజుల్లో నష్టాల్లో ఉన్న డిసిసిబిని లాభాల బాట పట్టించడమే కాకుండా, రైతాంగానికి మరింత మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని గన్ని వీరాంజనేయులు తెలిపారు. డిసిసిబిలను కమర్షియల్ బ్యాంకులతో పోటీగా రైతులకు సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు యుపిఐ లావాదేవీలు, ఆన్‌లైన్ పేమెంట్, క్యూఆర్ కోడ్ వంటి సదుపాయాలను రాబోయే నెలలో ప్రారంభి స్తామని తెలిపారు. ఇప్పటికే కోఆపరేటివ్ వ్యవస్థలో కంప్యూటరీకరణ పూర్తయిందని, మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థను ఆధునికీకరించామని చెప్పారు. తదుపరి కాలంలో సిబ్బందిగానీ, పాలకవర్గ సభ్యులుగానీ అవకతవకలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, రికవరీ చర్యలు కూడా చేపడతామని గన్ని వీరాంజనేయులు హెచ్చరించారు. సహకార వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా బ్యాంకులు ముందుకు సాగాలని సూచించారు. అనంతరం డిసిఎంఎస్ ఛైర్మన్ మురళీకృష్ణ మాట్లా డుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి డిసిసిబి బ్యాంక్ మహా జన సభ సమావేశంలో పలువురు ఛైర్మన్లు సమస్యలు తెలిపారని, వాటి పరిష్కారానికి ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటారని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. డిసిసిబి రూ.6500 కోట్ల టర్నోవర్ కలదని, రానున్న రోజుల్లో దీనిని రూ.పది వేల కోట్లు టర్నోవర్‌కు గన్ని కచ్చితంగా తీసుకెళ్తారన్నారు. రైతులకు అవసరమైన సహాయ సహకారాలు డిసిఎంఎస్ తరపున అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డిసిసిబి సిఇఒ సింహాచలం, ఏలూరు డిసిఒ శ్రీనివాస్, ఒఎస్‌డి వెంకటేశ్వరరావు, జిల్లాల్లోని సొసైటీ, బ్యాంకుల ఛైర్మన్లు పాల్గొన్నారు.

భద్రత లేని బాలికల వసతి గృహం

- ఒక పక్క లేని ప్రహరీగోడ, విరిగిన గేట్లు
- బెడ్స్ లేక కటిక నేల మీదే నిద్ర
- స్లాబ్ అచ్చులూడి కారుతున్న వర్షం నీరు

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం వేలంపేటలో ఉన్న ఎస్‌సి బాలికల హాస్టల్‌కు చుట్టూ ప్రహరిగోడ ఒక పక్క లేకపోవటం, అలాగే గేట్లు విరిగి పోవటం వల్ల బాలికలకు భద్రత కరువైంది. 1988లో ఈ బాలికల హాస్టల్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రస్తుతం హాస్టల్లో 49 మంది బాలికలు ఉంటూ విద్య కొనసాగిస్తున్నారు. 49 మంది విద్యార్థులకు నాలుగు గదులు కేటాయించడంతో ఒక గదిలో పది మంది నేల మీదనే పడుకుంటున్నారు. విద్యార్థులందరికీ దుప్పట్లు అందజేశామని, ప్రతివారం స్థానిక పిహెచ్‌సి వైద్యసిబ్బంది విద్యార్థులకు వైద్యపరీక్షలు చేస్తారని హాస్టల్ సిబ్బంది చెప్పారు.

ప్రజాశక్తి పరిశీలన

హాస్టల్లో ట్యూటర్ లేరని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మెనూ అమలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో విద్యార్థులకు సబ్బులు, కొబ్బరినూనె వంటివి ఇచ్చేవారమని, ప్రస్తుతం వాటి ఖర్చుల నిమిత్తం తల్లిదండ్రుల బ్యాంకు అకౌంట్‌లో ప్రభుత్వం వేస్తుందని అన్నారు. హాస్టల్లో బాత్‌రూమ్‌లు శిథిలావస్థకు చేరి వారు ఇబ్బందులు పడుతున్నారని ప్రజాశక్తిలో పలు పత్రికల ద్వారా ప్రచురణ కావటంతో ఇటీవలే మరుగుదొడ్ల నిర్మాణం చేశారు. అయితే హాస్టల్ పైకప్పు నుండి వర్షం కురవడంతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు చెప్పారు. హాస్టల్లో డైనింగ్ టేబుల్ వంటివి ఏర్పాటు చేయకపోవటంతో బాలికలు నేలమీదనే కూర్చుని భోజనాలు చేస్తున్నారు, హాస్టల్‌కి ఎత్తుగా ప్రహరీ గోడలు, గేట్లు ఏర్పాటుతో పాటు హాస్టల్ పైకప్పు నుండి వర్షం గదులలోకి పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.



పెచ్చులూడుతున్న స్లాబు



విరిగిన గేటు

ఆశాల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు మండల కన్వీనర్ బండి రంగారావు

ప్రజాశక్తి - ఆచంట

ఏళ్ల తరబడి అరకొర వేతనాలతో బతుకీడుస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు మండల కన్వీనర్ బండి రంగారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా డే సందర్భంగా వల్లూరు, ఆచంట వేమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్ల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖలో కొలువు కాబట్టి ఎప్పటికైనా జీతాలు పెరగకపోతాయా అని ఆశతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారని వాపోయారు. అయినా వీరి వేదన అరణ్య రోదనగానే మిగిలిపోయిందన్నారు. గ్రామస్థాయిలో వైద్య సేవలో కీలకంగా వ్యవహరిస్తున్న ఆశా కార్యకర్తలకు చివరికి నిరాశ ఎదురవుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం కల్పించుకుని కనీస వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల నాయకులు నక్కా శైలజ, కుపామని, కృప, వీరమ్మ, నాగలక్ష్మి, సత్యవతి, భవాని, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

రైతులకు పశువుల దాణా పంపిణీ

ఆచంట: మొంథా తుపాను వల్ల అధికంగా నష్టపోయిన పాడి రైతులను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పశువుల దాణాను అందజేయడం అభినందనీయమని జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్‌బాబు అన్నారు. వల్లూరు గ్రామంలో పశువుల ఆస్పత్రి వద్ద ఎడి పరిశ్రమలో పశు వైద్యాధికారి డాక్టర్ వాసి తేజ ఆధ్వర్యాన సుమారు 55 మంది రైతులకు యూరియాతో సబ్సిడీతో పశువులు దాణాను జెడ్‌పిటిసి సురేష్ బాబు చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులను అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి ఎంపిపి తాళం శ్రీనివాసరావు, ఎంపిటిసి ఆరిమిల్లి సుబ్బారావు, జనసేన ఉమ్మడి పగో జిల్లా సెక్రటరీ చిట్టూరి శ్రీనివాస్, కడిమి ఉమా, కావలరు రామకృష్ణ, పంపన శ్రీనివాస్, బండి వెంకటేశ్వరావు, ఎడిద శ్రీనివాసరావు, బొర్ర సుబ్బారావు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ

పాలకొల్లు : పాలకొల్లు ఎస్ఎస్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ, మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యాన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాజారాజేశ్వరి అధ్యక్షతన మంచి స్పర్శ చెడు స్పర్శ అనే అంశంపై బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్‌గా విమెన్ ప్రొటెక్షన్ సెల్ నుండి బి.ఝాన్సీ, కె.వెంకట లక్ష్మి హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బయట వ్యక్తులు చెడుగా ప్రవర్తించినప్పుడు ధైర్యంగా 'నో' అని చెప్పడం, ఆ స్థలం నుండి దూరంగా వెళ్లడం, విషయం పెద్దవారికి చెప్పడం వంటి చర్యలు నేర్చుకోవాలని వారు చెప్పారు. విద్యార్థినులకు మానసిక బలం, ఆత్మవిశ్వాసం పెంచే మంచి విషయాలను చెప్పి, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 వంటి అత్యవసర నంబర్ల గురించి విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో వై.యామిని అకడమిక్ కోఆర్డినేటర్, అంతర్గత ఫిర్యాదుల కమిటీ కన్వీనర్ డాక్టర్ సిహెచ్.ఉషారాణి, మహిళా సాధికారత సెల్ కన్వీనర్ రామలక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలి

నిడమర్రు సిఐ నక్కా రజనీకుమార్

గణపవరం : గ్రామాల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్యశిబిరాలను స్థానికులు ఉపయోగించుకొని ప్రాణరక్షణ కల్పించుకోవాలని నిడమర్రు సిఐ నక్కా రజనీకుమార్ అన్నారు. గణపవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన మంగళవారం స్థానిక కస్తూరిబాయమ్మ వర్తక సంఘం భవనంలో ఏర్పాటు చేసిన ఉచితగుండె వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఖరీదైన వైద్యాన్ని లయన్స్ క్లబ్ వారు పేదలకు ఉచితంగా అందచేయడం హర్షించదగ్గ విషయమని చెప్పారు. శిబిరంలో విజయవాడకు చెందిన స్వర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ గుండె స్పెషలిస్టు డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ వైద్యసేవలు అందించారు. గణపవరం, నిడమర్రు మండలాల నుండి 132 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. మరో 15 మందికి ఎంజియోగ్రామ్ పరీక్షల నిమిత్తం విజయవాడ హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. కార్యక్రమంలో గణపవరం లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వెలంకి నరేష్, కిలారి రవిబాబు, కోశాధికారి కెఎస్ఎస్.మూర్తి, ఆర్.నాగరాజు పాల్గొన్నారు.

వాట్సాప్ ద్వారా ధాన్యం అమ్ముకోవచ్చు

పంచాయతీ కార్యదర్శి కె.ప్రసాద్

ఆకివీడు : రైతులు వాట్సప్ ద్వారా తమ ధాన్యం అమ్ముకోవచ్చునని మంత్రి ప్రకటించారని అయిభీమవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన ప్రభుత్వ నుండి వచ్చిన సమాచారాన్ని గ్రామస్తులకు తెలిపారు. 7337359375 నెంబర్‌కు రైతులు తమ వివరాలను పంపించడం ద్వారా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పారు. ఈమేరకు సోమవారం ప్రభుత్వం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిందని చెప్పారు.

ఘనంగా స్త్రీ శక్తి విజయ ర్యాలీ

నరసాపురం: భారత మహిళా క్రికెట్ జట్టు 2025 ప్రపంచ కప్‌ను గెలుచుకున్న సందర్భంగా మంగళవారం నరసాపురంలో స్త్రీ శక్తి విజయ ర్యాలీను ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యాన నిర్వహించారు. నరసాపురంలోని వైఎన్ కాలేజీ, సూర్య, గౌతమి, ఆదిత్య, జానకి, స్వర్ణాంధ్ర కాలేజీ వంటి విద్యాసంస్థల నుండి 2 వేల మందికిపైగా మహిళా విద్యార్థులు, ప్రభుత్వ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించగా, ఆ కార్యక్రమంలో టిడిపి ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, డిఎస్‌పి శ్రీవేద, ఎఎంసి జక్కం శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌పై విద్యార్థులకు అవగాహన

ఆకివీడు : పోలీసు సంస్మరణ వారోత్సవాల సందర్భంగా అజమూరు గరువు ప్రాథమిక పాఠశాల 4, 5 తరగతుల విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.సత్య నారాయణ, సిబ్బంది ఓపెన్ హౌస్ నిర్వహించి పోలీసుల విధులు, జనరల్ డెయిరీ, వైర్‌లెస్ సందేశం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసులు అంటే భయాన్ని పోగొట్టడానికి, వారి సేవలను వివరించేందుకు పాఠ్యాంశాలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్‌విఎస్.నారాయణ చెప్పారు. పర్యావరణ శాస్త్రం సిలబస్‌లోని 4, 5వ తరగతిలోని పాఠాల అవగాహన కోసం ఈ క్షేత్ర పర్యటన ఏర్పాటు చేశామన్నారు. ఎఎస్‌ఐ బి.సత్యనారాయణ విద్యార్థులను అభినందించారు.

దాతల సహకారం అభినందనీయం

కనుమూరి రఘురామకృష్ణరాజు

ఉండి : మండలంలోని ఎన్ఆర్‌పి అగ్రహారం విశ్వేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం షెడ్డు, ఆలయం ఎదుట సీసీ రోడ్డు నిర్మాణానికి దాతలు అందించిన సహకారం అభినందనీయమని స్థానిక ఎంఎల్‌ఎ, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజు అన్నారు. మంగళవారం వాటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు ఆలయ అధికారులు, ఛైర్మన్ దోనేపూడి రాఘవ ఆధ్వర్యాన ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపిటిసి మున్నలూరి సువర్ణ లక్ష్మి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు కన్నెగంటి రూత్ కళ, ఉప సర్పంచి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

పెనుమంట్ర : మండలంలోని నెలమూరు గ్రామం ఎస్‌సి కాలనీ 9, 10వ వార్డులలో గోనమండ ఆదిమూర్తి ఇంటి నుండి ఎంపిపి స్కూల్ స్పెషల్ ఎస్‌సి ఏరియాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం పనులు ప్రారంభించినట్టు సర్పంచి కుచర్లపాటి మంగతాయారు తెలిపారు. నిర్మాణానికి మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల గ్రాంట్ నుండి కేటాయించబడిన రూ.5 లక్షలతో పనులు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు వెంకటపతి రాజు, పంచాయతీ సెక్రెటరీ వేదాల పవన్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్ బాబు, జనసేన మండల అధ్యక్షులు కోయ వెంకట కార్తీక్, మాజీ సర్పంచి, ఆలమూరు సొసైటీ ఛైర్మన్ కోయ నాగ పోతురాజు, నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితురాలికి సాయం

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

మండలంలోని చింతపర్రు గ్రామానికి చెందిన పాలెం నాగమణి(65) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. వీరిది పేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలియడంతో వసుధ ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకట్రామరాజు తమ ఫౌండేషన్ తరపున నాగమణికి రూ.10 వేల ఆర్థిక సాయం మంజూరు చేశారు. వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు మంగళవారం వసుధ ఫౌండేషన్ నుంచి మంజూరైన రూ.10 వేల చెక్కును నాగమణికి అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు, స్థానిక నాయకులు కట్టెముక్కల వెంకటేశ్వరరావు, పాలెం శ్రీను, అంగర రమేష్ పాల్గొన్నారు.



మొగల్తూరు పిహెచ్‌సి వద్ద..

కార్మికుల పక్షపాతి చింతకాయల బాబూరావు

పిహెచ్‌సిల వద్ద ఆశాల ఘన నివాళి

ప్రజాశక్తి - నరసాపురం

తూర్పుతాళ్లు, ఎల్‌బి చర్ల పిహెచ్‌సిల వద్ద మంగళవారం ఆశా కార్యకర్తలు చింతకాయలు బాబూరావుకు సంతాపం తెలిపారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ బాబూరావు ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సభలో బొక్క ఆదిలక్ష్మి, అడ్డాల సత్యవతి, డి.దయాశీల, పేరుపాలెం శ్రీదేవి, శంకరపు విజయ కుమారి పాల్గొన్నారు.

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్మికోద్యమ నేత చింతకాయల బాబూరావుకి స్థానిక సివిల్ సప్లై గొడౌన్ కార్మికులు ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ చింతకాయల బాబూరావు మృతి కార్మిక వర్గానికి, పేద ప్రజానీకానికి తీరనిలోటు అన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయి కార్మిక ఉద్యమ నేతగా కార్మికులకు, ఉద్యోగులకు అనేక సేవలు అందించారన్నారు. తాడేపల్లిగూడెం ఏరియా రైస్ మిల్ హమాలీ కార్మికుల సమస్యలపై పోరాటాల్లో జైలు జీవితం గడిపారన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ సమన్వయ కమిటీ కన్వీనర్ కోడి లక్ష్మణ్, సివిల్ సప్లై కార్మికుల మేస్త్రి కుక్కల వెంకటేశ్వరరావు, కార్మికులు పితాని రవికుమార్, మల్లుల రామచంద్ర చక్రవర్తి, ఆకన శ్రీనివాస్, అరవ సత్యనారాయణ, గుడపాటి సుగుణ రావు, మేడిది రమేష్, కైలా కొండయ్య జ్యూసుల నాగకేశవ్, గుత్తుల రాంబాబు, ఆకన రాంబాబు, ఆకన దుర్గారావు పాల్గొన్నారు.

పెనుమంట్ర : కార్మికుల పక్షపాతి చింతకాయల బాబూరావు అని సిఐటియు మండల కార్యదర్శి నేతల చిత్తరంజన్ అన్నారు. మంగళవారం మార్టేరు అగ్రికల్చర్ ఫారం మహిళా కార్మికులు, మార్టేరు పిహెచ్‌సిలోని ఆశా కార్యకర్తలు వారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోడి శ్రీనివాస ప్రసాద్, కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు కె.సుబ్బరాజు, ఆలమూరు, మార్టేరు, పెనుమంట్ర పిహెచ్‌సిలలోని ఆశాలు, ఆ సంఘం నాయకులు సానబోయిన పార్వతి, రత్నకుమారి, భవాని, మార్టేరు అగ్రికల్చర్ కార్మికులు కట్టా శ్రీలక్ష్మి, బొంతు పార్వతి, జగదీష్ పాల్గొన్నారు.

పెనుగొండ : కార్మిక పోరాట యోధుడుకు చింతకాయల బాబూరావుకు ఆశా వర్కర్లు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం సిద్ధాంతం పిహెచ్‌సి ఆశా వర్కర్లు సంతాప సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు, కెవిఎస్ జిల్లా నాయకుడు కప్పల రత్నరాజు మాట్లాడుతూ ఆయన మృతి కార్మిక ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు కంకిపాటి లక్ష్మీకుమారి, టి.గౌరీ, వి.రాజేశ్వరి పాల్గొన్నారు.

మొగల్తూరు : బాబూరావుకి మొగల్తూరులోని పిహెచ్‌సి ఆవరణలో ఆశ వర్కర్లు నివాళులర్పించారు. బాబూరావు మృతి ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ, బి.బేబీ కుమారి, పి.ప్రసన్న, ఆర్.మోర్తా, పి.మరియమ్మ, కె.నాగరాణి, పి.రేవతి ఉన్నారు.

జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు స్పార్క్ ఎంజిలీనా

నరసాపురం : జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు నరసాపురం పట్టణంలోని జెసికెఎల్ స్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని గోడి స్పార్క్ ఎంజిలీనా ఎంపికైంది. పట్టణంలోని 24వ వార్డులో నివసిస్తున్న గోడి వీలిన్ కుమార్, మేరీలత కుమార్తె తండ్రి ప్రోత్సాహంతో స్థానిక సబ్ కలెక్టర్ ప్రాంగణంలో ఉన్న పోలిశెట్టి సీతారామయ్య టెన్నిస్ కాంప్లెక్స్‌లో గత మూడు సంవత్సరాలుగా ప్రాక్టీస్ చేసింది. 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్, రాష్ట్ర స్థాయి ఈనెల మూడో తేదీన శ్రీకాళహస్తిలో జరిగిన లాన్ టెన్నిస్ క్రీడా పోటీలు 2025లో అండర్ 14 బాలికల రాష్ట్రస్థాయి మూడవ స్థానం సాధించింది. స్పార్క్ ఎంజిలీనా డిసెంబర్‌లో హర్యానా రాష్ట్రం రోహతోక లో జరుగుతున్న జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు ఎంపికైంది.

సుబ్బారాయుడు గుడి పాలకవర్గ సభ్యుల నియామకం

భీమవరం టౌన్: సుబ్బారాయుడు గుడి పాలకవర్గ సభ్యులను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్ కమిటీ ఛైర్మన్, భీమవరం ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు), టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అభినందించారు. 8 మంది సభ్యులతో భీమవరం శ్రీరాంపురంలోని శ్రీరామలింగేశ్వర స్వామి(సుబ్బారాయుడు గుడి) దేవస్థాన పాలకవర్గం నియమింపబడింది. నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యులు టి.త్రివిక్రమ మూర్తి, వి.గురు మూర్తి, ఎస్.వెంకట సత్యవతి, టి.వెంకట కృష్ణ గుప్తా, కె.కుమారి, కె.రామకృష్ణ, ఎం.మహాలక్ష్మి, పి.రవితేజలు మంగళవారం ఎంఎల్‌ఎ అంజిబాబు, పొలిట్ బ్యూరో సభ్యురాలు సీతారామలక్ష్మిలను వారి కార్యాలయాల్లో కలిశారు. ఆలయ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు కృషి చేయాలన్నారు.


వేద పాఠశాల ఏర్పాటుకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న దంపతులు

పాలకోడేరు : పెన్నాడలో సుమారు రూ.5 కోట్ల వ్యయంతో చేపట్టిన వేద పాఠశాల ఏర్పాటుకు భీమవరం పట్టణానికి చెందిన రాయసం వెంకటరామయ్య, జయలక్ష్మి దంపతులు భారీ విరాళాన్ని అందజేశారు. రెండు ఎకరాల భూమి, రూ.2 కోట్ల నగదును విరాళంగా ప్రకటించారు. కంచి కామకోటి పీఠం పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తున్న వేద పాఠశాల నిర్మాణానికి విరాళంగా దాత వెంకటరామయ్య, జయలక్ష్మి దంపతులు భూమిపూజ చేశారు. కేంద్ర ఆదాయపు పన్ను శాఖలో చీఫ్ కమిషనర్ గా పనిచేసి రిటైర్డ్ అయిన వెంకటరామయ్య ప్రస్తుతం హైదరాబాద్లో స్థిరపడ్డారు. తాత రాయసం వెంకటరామయ్య రాయలం పంచాయతీ తొలి సర్పంచిగా, భీమవరం డిఎన్ఆర్ కళాశాల తొలి ఛైర్మన్‌గా సేవలందించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో కంచి కామకోటి పీఠం ప్రతినిధి సూర్యారావు, స్థానిక సర్పంచి చిల్లా అనూష సత్యనారాయణ, ఎంపిటిసి తాతయ్య, పంచాయతీ పాలకవర్గం సభ్యులు జయలక్ష్మి, ఆంజనేయులు పాల్గొన్నారు.

లక్ష్మణేశ్వరం సొసైటీ ఛైర్మన్ పుట్టినరోజు వేడుకలు



పుష్పగుచ్ఛం అందిస్తున్న సిబ్బంది

నరసాపురం : మండలంలోని లక్ష్మణేశ్వరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ చాగంటి పార్థసారథి పుట్టినరోజు వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం సొసైటీ కార్యాలయంలో పలు రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారులు, వివిధ సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొని పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీ సిఇఒ ముదునూరు సత్యనారాయణ రాజు, అకౌంటెంట్ దాసరి శ్రీనివాస్, సిబ్బంది పులపర్తి సత్యనారాయణ, కడలి వెంకటేశ్వరరావు, అల్లు నాగేంద్రబాబు, కైలా సాయిబాబా తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

పనుల గుర్తింపునకు గ్రామసభలు



గ్రామసభలో మాట్లాడుతున్న అప్పారావు

కాళ్ల : జిల్లాలో ఉన్న అన్ని పంచాయతీల్లో ఉపాధి పనులకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామసభలు నిర్వహించి అందరి ఆమోదంతో పనులు గుర్తిస్తున్నామని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కెసిహెచ్.అప్పారావు పేర్కొన్నారు. మండలంలోని కాళ్లకూరు గ్రామంలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2026-2027 సంవత్సరానికి పనుల ప్రణాళిక సంబంధించి ఫైనల్ గ్రామసభ మంగళవారం నిర్వహించారు. ఈ గ్రామసభకు ముఖ్య అతిథిగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కెసిహెచ్.అప్పారావు విచ్చేశారు. ఈ గ్రామసభలో ఈ గ్రామంలో 2026-27 సంవత్సరానికి సంబంధించి సుమారుగా 60 లక్షల విలువ గల 40 పనులను ఆమోదించారు. ఈ గ్రామసభలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.సుజాత, ఎంపిడిఒ జి.స్వాతి, గ్రామ సర్పంచి సాదు శ్రీదేవి శ్రీనివాస్, గ్రామ ఉప సర్పంచి నడింపల్లి ప్రదీప్, గ్రామ కార్యదర్శి డి.సునీల్ రాజు పాల్గొన్నారు.

అమాంతం పెరిగిన కాయగూరల ధరలు!

వినియోగదారులు బెంబేలు



పాలకొల్లు మార్కెట్‌లో..


ప్రజాశక్తి - పాలకొల్లు

కార్తీకమాసంకు తోడు మొంథా తుపాన్ ప్రభావంతో కాయగూరల ధరలకు రెక్కలొచ్చాయి. కార్తీకమాసంకు ముందు అర్ధ సెంచరీ దాటడానికి కష్టంగా ఉన్న ధరలు ఇప్పుడు సెంచరీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఒక్క ఉల్లిపాయ, టమోటా ధరలు మాత్రం వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. సాధారణంగా కార్తీకమాసంలో కాయగూరల ధరలు ఎక్కువగా ఉంటాయి. కిలో రూ.40 ఉన్న వంకాయలు రూ.80-120కు పెరిగాయి. కిలో రూ.40 ఉండే బెండ, బీర, దొండ, క్యారెట్, బీట్ రూట్ ధరలు రూ.80-100కు పెరిగాయి. కొత్తిమీర కట్ట రూ.20 నుంచి 30కు, మునగకాయ రూ.10 నుంచి 20కు పెరిగాయి. ఉల్లిపాయలు కిలో రూ.20-25 మధ్య, టమోటా రూ.30-50 మధ్య ఉన్నాయి. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు పెరిగిన ధరలకు గగ్గోలు పెడుతున్నారు.

పెనుమంట్ర : తుపాన్ ప్రభావంతో కూరగాయలు, ఆకుకూరల పంటలు పాడవ్వడం వల్ల బజార్లో వాటి ధరలు పెరిగిపోవడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే టమాటా, బంగాళాదుంపలు మాత్రమే కిలో రూ.40 పలుకుతుండగా, స్థానికంగా తోటల్లో పండించే అన్ని కూరగాయలు కిలో రూ.80 నుండి 100 వరకు ధరలు ఉన్నాయి. మండలంలోని మార్టేరు, ఆలమూరు, పొలమూరు, పెనుమంట్రలోని కూరగాయల దుకాణాల వర్తకులు పెరిగిన ధరల వల్ల అమ్మడం మాకు సైతం ఇబ్బందిగా ఉందని అంటున్నారు. కాప్సికం కిలో రూ.100, వంకాయలు కిలో రూ.80, చిక్కుడు కాయలు రూ.110, బెండకాయ, బీరకాయ కిలో రూ.80 చెప్పడంతో అసలే పెళ్లిళ్ల సీజన్ కావడం వల్ల వినియోగదారులు అవస్థలు పడుతున్నారు.

ఆలయాభివృద్ధికి కట్టుబడి ఉంటా

ఆలయ ఛైర్మన్ పన్నాసి వెంకటేశ్వరరావు(అబ్బులు)



ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఆలయ ఇఒ

కాళ్ల : ఆలయాభివృద్ధికి కట్టుబడి ఉంటానని, తనకు ఈ అవకాశం రావటానికి కారణమైన డిప్యూటీ స్పీకర్, ఎంఎల్‌ఎ కనుమూరు రఘురామకృష్ణరాజు, కూటమి నేతలకు ఛైర్మన్ పన్నాసి వెంకటేశ్వరరావు(అబ్బులు) ధన్యవాదాలు తెలియజేశారు. కాళ్ల గ్రామంలో గంగా సమేత సోమేశ్వరస్వామి ఆలయం పాలకమండలి ఛైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారం మంగళవారం జరిగింది. కాళ్లకూరు భీమేశ్వరస్వామి ఆలయ ఇఒ కూచంపూడి శ్రీనివాసరాజు ఛైర్మన్‌గా వెంకటేశ్వరరావు, సభ్యులుగా టి.లక్ష్మీనరసింహ శర్మ(అర్చకులు), డి.రామచంద్ర మూర్తి, బి.వెంకట సుబ్బారావు, సిహెచ్.గిరిబాబు, సిహెచ్.పద్మశ్రీ, డి.మహాలక్ష్మి, డి.శ్రీదేవి, జె.వెంకట దుర్గా భవాని సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం సోమేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్ పన్నాసి వెంకటేశ్వరరావు (అబ్బులు) మాట్లాడుతూ ఈరోజు గొప్పగా ప్రమాణ స్వీకారం జరగటం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్, ఎంఎల్‌ఎ కనుమూరు రఘురామకృష్ణరాజు తనయుడు భరత్, ఆలయ ఇఒ వేగేశ్న ఆంజనేయరాజు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు, టిడిపి మండల మాజీ అధ్యక్షులు జివి.నాగేశ్వరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు పి.నాగేశ్వరావు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

'సిఐటియు అఖిల భారత మహాసభ జయప్రదం చేయాలి'

వీరవాసరం : సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31, జనవరి 1, 2, 3, 4 తేదీలలో జరగనున్నాయని, జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు కోరారు. వీరవాసరంలో మంగళవారం ఆశావర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో తొలిసారిగా జరుగుతున్న ఈ మహాసభలకు దేశం నలుమూలల నుంచి కార్మిక నాయకులు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. సమావేశానికి ముందుగా ఇటీవల మరణించిన కార్మిక నేత చింతకాయల బాబూరావుకి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో దుర్గా, రజని, వరలక్ష్మి, మల్లేశ్వరి, సావిత్రి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పాలకొల్లు : విశాఖలో సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ జవ్వాది శ్రీనివాస్ కోరారు. విశాఖపట్నం కేంద్రంగా మహాసభలు విజయవంతం కావాలని కోరుతూ పట్టణ, గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆశ సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్.లక్ష్మి, డి.నిర్మలాకుమారి, బి.కృపామేరి, పి.విజయలక్ష్మి, బి.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

తణుకు : విద్యార్థినులు చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ అలవాటు చేసుకుని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యను అభ్యసించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ముళ్లపూడి రేణుక అన్నారు. మంగళవారం స్థానిక ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాల డిగ్రీ, పిజీ(అటానమస్)లో ఫ్రెషర్స్ డే వేడుక కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ యుఎల్.సుందరీబాయ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎన్‌సిసి విద్యార్థిని వై.శృతి ఐడిఎస్ఎస్‌సి క్యాంపులో పాల్గొన్న సందర్భంగా ఘనంగా సత్కరించారు. విద్యార్థినులకు సర్టిఫికెట్స్ అందజేశారు.

IN THE COURT OF THE HON'BLE I. ADDL. JUNIOR CIVIL JUDGE AT :: SANGAREDDY
I. A. No. 263 of 2021 IN O. S. No. 686 of 2021

BETWEEN:-
Smt. Pochigari Lavanya ...Petitioner/Plaintiff
AND
Dacharam Narsimulu and others ...Respondents/Defendants

NOTICE

To,
Smt A. Aruna Kumari, W/o. A.Venkateshwar Rao, Aged: 52 years, Occ:Housewife, R/o. Flat No:203, R K Enclave, Shanthi Nagar, 7 th Lane, Eluru, West Godavari District, A P-534 007.
...Respondent/Defendant No. 5

Take notice that, the above case vide I. A. No. 263/2021 in O S. No. 686/2021 stands posted to **14-11-2025** at **10.30** A.M for your appearance before the Hon'ble I. Addl. Junior Civil Judge at Sangareddy. In default of your appearance on that day the matter will be heard ex-parte and decided accordingly.

//BY COURT ORDER//
S. MANIKYAM GOUD
(Advocate,Sangareddy)

మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.32/2025 in O.S.No.61/2024

DHR/వాది : కరిపెట్టి వెంకట్రావు, S/o.అర్జునరావు, గర్భ్వ పేకేరు, H/o.పేకేరు.
JDR/ప్రతివాది : ఇందుగమిల్లి సుబ్బారావు, S/o.వెంకట్రావు, డోరునెం.2-118, గర్భ్వ పేకేరు, H/o.పేకేరు.

DHR/వాది వేయించిన ప్రకటన

పై నెంబరు వారంటు గ్రంథములో మీరు JDR అయివుండి శ్రీకోర్టు వారు OR 21 R 64, 66 CPC వేలం నోటీసులు మీరు తీసుకొనక కాలయాపన /జాప్యం చేయుచున్నందున సదరు వారంటు గ్రంథములోని పిటిషను E.A.104/2025 Dt.17-10-2025 వ తేదీన శ్రీకోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం. యీ పత్రికా ప్రకటన ద్వారా శ్రీకోర్టు వారు మీకు వేలం నోటీస్లు అమలు జరుగుటకు గాను ఈ పత్రికా ప్రకటన ప్రచురణ తేదీ నుండి 30 రోజుల లోపుగా శ్రీకోర్టు వారు ఎదుట మీరు గాని మీ తరపున అడ్వకేట్ గారు ద్వారా గాని స్వయంగా హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల సదరు పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

N.Pavan Nagendra Kumar
DHR/వాది తరపు అడ్వకేట్
Tanuku AP1061/2020
05-11-2025 Tanuku. Cell: 9948906884

మహారాజ శ్రీ మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబునల్, మరియు 7వ అదనపు జిల్లా న్యాయస్థానము, విజయవాడ వారి కోర్టులో
M.V.O.P. 209/2024

Between:
కూచిభోట్ల భానుమతి & వగైరా ...పిటిషనర్
అండ్
పరసా వెంకటపతి & వగైరాలు ...రెస్పాండెంట్
రెస్పాండెంట్ No: 1&2
పరసా వెంకటపతి మరియు పరసా శాంభవి, టాటా మ్యాజిక్ ఓనర్ మరియు డ్రైవర్, AP16TVC0572, డోర్.నెం. 4-49, శ్రీహరిపురము, అప్పారావు పేట, పెయ్యూరు, ముదినేపల్లి, ఏలూరు జిల్లా.

పైన వ్యాజంలో పిటిషన్ దాఖాలు చేసినందున ఇందు విషయమై మీకు ఆక్షేపణలు ఉన్నయెడల తేది.14-11-2025న ఉదయం 10:30 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని ఈ కోర్టువారి ఏదుట హాజరు కావలని లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయువురని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది :14-11-2025

నందుల నటరాజ్
న్యాయవాది, విజయవాడ
సెల్ : 9490716636

IN THE COURT OF THE HON'BLE I. ADDL. JUNIOR CIVIL JUDGE AT :: SANGAREDDY
O. S. No. 686 of 2021

BETWEEN:-
Smt. Pochigari Lavanya ... Plaintiff
AND
Dacharam Narsimulu and others ...Defendants

NOTICE

To,
Smt A. Aruna Kumari, W/o. A.Venkateshwar Rao, Aged: 52 years, Occ:Housewife, R/o. Flat No:203, R K Enclave, Shanthi Nagar, 7 th Lane, Eluru, West Godavari District, A P-534 007.
...Defendant No. 5

Take notice that, the above case vide OS. No.686/2021 stands posted to **14-11-2025** at **10.30** A.M for your appearance before the Hon'ble I. Addl. Junior Civil Judge at Sangareddy. In default of your appearance on that day the matter will be heard ex-parte and decided accordingly.

//BY COURT ORDER//
S. MANIKYAM GOUD
(Advocate,Sangareddy)

పేపరు ప్రకటన

ఏలూరు జిల్లా, ఏలూరు కార్పొరేషన్, కొత్తపేట, కర్రి రామారావు వీధి, డోరునెం. 20ఎ-11-32/1రు కాపురస్థురాలు గేదెల శ్రీనివాస రావు గారి కుమార్తెయున్ను, రంబ చంద్రశేఖర్ గారి భార్య రంబ రమ్య తెలియచేయునది ఏమనగా :

ఏలూరు కాపురస్థులు కొడవటి కోటేశ్వర రావు గారి కుమారుడు కొడవటి సత్యనారాయణ గారు ది.28-07-2025వ తేదీన పిల్లల వెంకట కుమారి వగైరాల వలన దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని క్రయం పొంది ఏలూరు ఆర్.ఓలో ది.నెం.7085/2025 రుగా రిజిష్టరీ పొందిన ఆస్థిని నేను ది.03-11-2025వ తేదీన వారి వలన విక్రయ అగ్రిమెంటు వ్రాయించుకొనివున్నాను. సదరు ఆస్థిపై ఎవరికైన ఆక్షేపణలువున్న యెడల ది.10-11-2025వ తేదిలోగా తెలియ పరచగలరు. తదుపరి ఏమైన ఆక్షేపణ తెలియపరచిన నాకు ఏ విధమైన బైండవర్ కావని తెలియపర్చుచున్నాను.

షెడ్యూలు

ఏలూరు జిల్లా, ఏలూరు సబ్-డి, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్, తంగెళ్ళమూడి, ఎన్.పి వార్డు, 48వ డివిజన్ శ్రీ మల్లేశ్వర దేవస్థానం టి.యస్.నెం.11, 22 ర్లు దాఖలా డోరునెం.16బి-14-114రు అసెస్మెంటు నెం.1075012769 రు దాఖలా చ.గ.120.0.0లు లేక 100.33 చ.మీల అందులోని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ ఆర్.సి.సి బిల్డింగు వగైరా ఆస్థికి హద్దులు :
తూర్పు: నున్నా రామకృష్ణారావు గారి ఆస్థి
దక్షిణం: పులిబండి సత్యనారాయణ గారి ఆస్థి
పడమర: రోడ్డు
ఉత్తరం: డ్రైనేజీ
యీ హద్దుల మధ్య చ.గ.120.0.0 ములు స్థలము అందులోని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ ఆర్.సి.సి బిల్డింగు, అందులోని 7 కరెంటు సర్వీసులు, నీటి కుళాయి వగైరా యావదాస్థిన్నిసహా
ఏలూరు **రంబ రమ్య**
ది.04-11-2025 ఫోన్:95334 49292

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - ఆచంట

ఆచంట నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు సంబంధించి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన 45 మంది బాధితులకు రూ.17 లక్షల 69 వేల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం కొమ్ముచిక్కాలలో పితాని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సహాయం అవసరం ఉన్న ప్రతి ఒక్కరిని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ భీమవరం Ist Additional Civil Judge (Junior Division) వారి కోర్టులో
I.A.No.410/2025 in O.S.107/2013

Petitioner/వాది :
Muddundi Subbaraju
Respondents/Defendants :
Muddundi Rama Raju @ Rama Krishnam Raju (Died) & Others
6th Respondent Address :
Muddundi Matha, W/o.Late M.Rama Raju @ Rama Krishnam Raju, R/o.Beside By raju Foundation, Peddamiram Village, Kalla Mandalam, W.G.Dt., A.P.

పై నెంబరు Petition గ్రంథంలో 6వ Respondent అయిన మీకు, Noticeలను court ద్వారా మరియు post ద్వారా అనేక పర్యాయములు పంపించినను సదరు ఉద్దేశ్యములు Notice లను తీసుకోకుండా Avoide చేయుచున్నారు. కాబట్టి శ్రీ Court వారు Substitution by Way paper publication ద్వారా Notice అమలు పరుచు నిమిత్తము ది.11-11-2025 తేదీనకు వాయిదా వేసినారు. కావున వాయిదా తేదీ ఉదయం 10.30 గంటలకు పై Court వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేక మీ యొక్క Advocate ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలియజేసుకోవలెను. లేనియడల పై నెంబరు Petition గ్రంథము మీ పరోక్షము నందు తీర్మానించబడును.

Subbarayudu, Advocate
Place: Bhimavaram Bhimavaram
Dt. 1-11-2025 Cell:9963285565

మహారాజశ్రీ భీమవరం Ist Additional Civil Judge (Junior Division) వారి కోర్టులో
I.A.No.411/2025 in O.S.107/2013

Petitioner/వాది :
Muddundi Subbaraju
Respondents/Defendants :
Muddundi Rama Raju @ Rama Krishnam Raju (Died) & Others
6th Respondent Address :
Muddundi Matha, W/o.Late M.Rama Raju @ Rama Krishnam Raju, R/o.Beside By raju Foundation, Peddamiram Village, Kalla Mandalam, W.G.Dt., A.P.

పై నెంబరు Petition గ్రంథంలో 6వ Respondent అయిన మీకు, Noticeలను court ద్వారా మరియు post ద్వారా అనేక పర్యాయములు పంపించినను సదరు ఉద్దేశ్యములు Notice లను తీసుకోకుండా Avoide చేయుచున్నారు. కాబట్టి శ్రీ Court వారు Substitution by Way paper publication ద్వారా Notice అమలు పరుచు నిమిత్తము ది.11-11-2025 తేదీనకు వాయిదా వేసినారు. కావున వాయిదా తేదీ ఉదయం 10.30 గంటలకు పై Court వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేక మీ యొక్క Advocate ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలియజేసుకోవలెను. లేనియడల పై నెంబరు Petition గ్రంథము మీ పరోక్షము నందు తీర్మానించబడును.

Subbarayudu, Advocate
Place: Bhimavaram Bhimavaram
Dt. 1-11-2025 Cell:9963285565

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.1303/2025 in I.P.No.41/2006

Between:
అఫీషియల్ రిసీవర్, ప.గో.జిల్లా., ఏలూరు
Vs ...పిటీషనర్
బాయిశెట్టి శ్రీ రామలక్ష్మి సావిత్రి వగైరాలు
...రెస్పాండెంట్స్

పై నంబరు పిటిషన్ నందు 2 మరియు 4 రెస్పాండెంట్స్ అయిన ద్వారంపూడి వేణుగోపాల కృష్ణారెడ్డి, S/o.పల్లా రెడ్డి, పెంటపాడు, పెంటపాడు మండలం మరియు 4వ రెస్పాండెంటు అయిన చిలకా అనురాధ, W/o.సురేష్, తాడేపల్లిగూడెం, తాడేపల్లిగూడెం మండల వాస్తవ్యులకు కోర్టు నోటీసులు అమలు జరగనందున వారికి నోటీసులు Substituted సర్వీసు ద్వారా అమలు చేయుటకు గాను శ్రీకోర్టు వారు ఉత్తర్వులు యిచ్చినారు. కావున పైన ఉదహరించిన 2 మరియు 4 రెస్పాండెంట్స్ ది.12-11-2025న పై కోర్టులో ఉదయం 10.30 గంటలకు ప్రత్యక్షముగా గాని, పరోక్షముగా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలుపగలరు. లేనియెడల వారి పరోక్షమున తీర్పుగావింతురు అని తెలియజేయడమైనది.

Dasari Akanth
పిటీషనర్స్ తరపు అడ్వకేటు
తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం.
తేది.04-11-2025 సెల్: 9885773399

మహారాజశ్రీ భీమవరం Ist Additional Civil Judge (Junior Division) వారి కోర్టులో
I.A.No.409/2025 in O.S.107/2013

Petitioner/వాది :
Muddundi Subbaraju
Respondents/Defendants :
Muddundi Rama Raju @ Rama Krishnam Raju (Died) & Others
6th Respondent Address :
Muddundi Matha, W/o.Late M.Rama Raju @ Rama Krishnam Raju, R/o.Beside By raju Foundation, Peddamiram Village, Kalla Mandalam, W.G.Dt., A.P.

పై నెంబరు Petition గ్రంథంలో 6వ Respondent అయిన మీకు, Noticeలను court ద్వారా మరియు post ద్వారా అనేక పర్యాయములు పంపించినను సదరు ఉద్దేశ్యములు Notice లను తీసుకోకుండా Avoide చేయుచున్నారు. కాబట్టి శ్రీ Court వారు Substitution by Way paper publication ద్వారా Notice అమలు పరుచు నిమిత్తము ది.11-11-2025 తేదీనకు వాయిదా వేసినారు. కావున వాయిదా తేదీ ఉదయం 10.30 గంటలకు పై Court వారి ఎదుట మీరు స్వయముగా గాని, లేక మీ యొక్క Advocate ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలియజేసుకోవలెను. లేనియడల పై నెంబరు Petition గ్రంథము మీ పరోక్షము నందు తీర్మానించబడును.

Subbarayudu, Advocate
Place: Bhimavaram Bhimavaram
Dt. 1-11-2025 Cell:9963285565